సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,3 డిసెంబర్ 2024
8 పేజీలు


# మాజీ ఎంపీ మాగంటి బాబుకు మంత్రి డాక్టర్ నిమ్మల, ఎమ్మెల్యే బడేటి పరామర్శ




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ ఎంపీ మాగంటి బాబుని ఆర్‌ఆర్ పేటలోని ఆయన గృహంలో కలిసి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే బడేటి చంటి పరామర్శించారు. ఇటీవల మాగంటి బాబు అపెండిసైటిస్ వ్యాధితో బాధపడుతూ శాస్త్ర చికిత్స చేయించు కున్నారు. ఆసుపత్రి నుండి విడుదలైన తర్వాత గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంత్రి, ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు విడిగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి),నాయకులు బొద్దాని శ్రీనివాస్‌తో కలిసి మాజీ ఎంపీ మాగంటి బాబును ఆయన గృహంలో పరామర్శించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం

# నాణ్యతతో వుండాలి

**- పిజిఆర్‌ఎస్‌లో 248 అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి,ప్రతీఅర్జీకి అర్థవంత మైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వర రావు,డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి, కె.భాస్కర్, మున్సిపల్ కమీషనరు ఎ.భానుప్రతాప్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 248 అర్జీలు వచ్చునట్లు తెలిపారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు.ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులు పిజిఆర్ఎస్‌లో జిల్లాలోని అర్జీల పరిష్కారానికి సంబంధించి సొంత లాగిన్‌ను ఓపెన్ చేసి ప్రతి అర్జీని పరిశీలించి అర్జీల పరిష్కరనికి కృషి చేయాలని ఆదేశించారు.

**అందిన అర్జీలలోకొన్ని** -ద్వారకా తిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన లక్కబత్తుల వెంకటేశ్వర రావు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. స్థానిక రాజేశ్వరి నగర్ చెందిన గుత్తికొండ వెంకటరామారావు అర్జీనిస్తూ

- తరువాయి 2లో..

## కాళ్ళ బాలుర వసతి గృహం

# ఆకస్మిక తనిఖీ

- వసతి సౌకర్యాలపై ఆరా - క్షుణ్ణంగా పరిశీలన
- విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ నాగరాణి




**కాళ్ళ,మేజర్‌న్యూస్:** వసతి గృహ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యార్థి దశ నుండే చక్కటి దిశా నిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వసతి గృహ సంక్షేమ అధికారులకు సూచించారు.
సోమవారం రాత్రి పొద్దుపోయాక కాళ్ళ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఏయే తరగతుల విద్యార్థులు చదువుకుంటున్నారు, స్కూల్ అనంతరం వసతి గృహంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా, పదవ తరగతి విద్యార్థులు ఎలా చదువుతున్నారు, విద్యార్థుల కు మెడికల్ చెకప్‌లు జరుగుతున్నాయా, అవసరమైన మందులు, అందుబాటులో ఉన్నాయా, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోనిడార్మెటరీలను అణువణవున పరిశీలిం చారు. ముఖ్యంగా టాయిలెట్లు సముదాయాన్ని స్వయంగా తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. డార్మెటరీలో చదువుకుంటున్న విద్యార్థులను చిరునవ్వుతో పలకరించి పలుప్రశ్నలువేసి సమాధానా లను రాబట్టారు. భోజనం ఎలా ఉంది, సౌకర్యాలు బాగున్నాయా,ఎలా చదువుతున్నారు, భవిష్యత్తులో ఏంచదవాలి అనుకుంటున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

- తరువాయి 2లో..

# విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన చర్యలేంటి ?



- స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు ఏవిధంగా అవగాహన కల్పించారు ?
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నలకు బదులిచ్చిన కేంద్ర మంత్రులు

**దిల్లీ/ ఏలూరు,సూర్య బ్యూరో :** శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో సోమవారం రాష్టానికి సంబంధిన ప్రయోజనాలపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర సహాయ మంత్రులు బదులిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం విద్యా సంస్థల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడానికి ముఖ్యంగా ఏలూరు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా కేటాయించిన, వినియోగించిన నిధుల వివరాలను పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఎంపీ వివరణ కోరారు. దీనికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి బదులిస్తూ ఏపీలో మొత్తం 45,032 పాఠశాలలు, జూనియర్ కళాశాలలు,

- తరువాయి 2లో..




## ప్రజా సమస్యల పరిష్కారానికి

# ప్రత్యేక వెబ్ సైట్

**- ప్రారంభించిన మంత్రి రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ప్రజల సమస్యలకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే వెబ్‌సైట్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. స్థానిక క్లాత్ అండ్ యారన్ మర్చంట్ సంఘ భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నా దృష్టికి సమస్యలను తీసుకొస్తున్నారని, వీటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా

- తరువాయి 2లో..

# వేగువాడ పోస్ట్ ఆఫీస్‌లో అవినీతి

- బాధితుల నిరసన - విచారణకు ఆదేశించిన పోస్టల్ అధికారులు



**పెదవేగి,మేజర్‌న్యూస్:** రూపాయి, రూపాయి పోగుచేసి, పోస్టాఫీసులో పొదువు చేశారు. పొదుపు చేసిన సొమ్ము తీసుకెళ్ళాలని వెళ్ళగా మీ ఖాతాలో సొమ్ములేదని ఆ శాఖా సిబ్బంది చెప్పారు. దీంతో ఆందోళన చెందిన ఇంకొంతమంది లబ్దిదారులు తమ ఖాతాలను పరిశీలించగా చాలామంది పొదుపు ఖాతాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఆందోళన దిగిన ఖాతాదారులు పోస్టాఫీసు ఎదుట ఆందోళనకు దిగ,తమ సొమ్ము ఇప్పించాలని డిమాండ్ చేశారు. తమ సొమ్ముకు సమాధానం చెప్పేవరకు పోస్టాఫీసును తెరవడానికి వీల్లేదని

- తరువాయి 2లో..

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి



**భీమవరం,మేజర్‌న్యూస్:** అర్జీదారులు సంతృప్తిని చెందేలా అర్జీలకు చక్కని పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేటు మీకోసం సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలసి రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన సమయంలో శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారానికి మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత అధికారులు వ్యక్తిగత భాధ్యత తీసుకుని ఎండార్స్మెంటు ఇవ్వాలని, పరిష్కరించుటలో నిర్లక్ష్యం అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరల అదే పిర్యాదు రాకుండా అధికారులు అత్యంత బాధ్యతతో చక్కని పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు అన్నారు.మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 102 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయి.ఏ వీరవాసరం మండలం కొణితివాడ జొన్నలగరువు. పార్సి వెంకట రత్నం. మా ఇంటి ప్రధాన మార్గం మూసివేశారు. విచారణ చేసి తిరిగి పునరుద్ధించాలని కోరారు. ఏ పోడూరు మండలం పెనుమదం గ్రామ నివాసి. రంగినీడి లక్ష్మి. నన్ను బెదిరించి నా కొడుకు ఆస్తిని వ్రాయించు కున్నాడు. ఇంటి నుండి వెళ్ళిపోమని తీవ్ర ఒత్తిడి చేస్తున్నాడని న్యాయం చెయ్యాలని కోరారు.ఏ తాడేపల్లిగూడెం పురపాలక సంఘం 6 వార్డు మామిడి తోట నివాసి. అయితం విజయలక్ష్మి. నా కొడుకు ఇంటి నుండి బయటకి గెంటి వేశాడు. ఆస్తిని వ్రాయమని ఒత్తిడి చేస్తూ చిత్రహింసలు పెట్టుచున్నాడు. ఈ బాధలను నుండి నన్ను ఈ విముక్తిని చేయండి. ఏ పాలకొల్లు మండలం అగర్రు గ్రామ నివాసి.కళ్ళ సీతమ్మ. 5 సెంట్లు భూమి రిజిస్ట్రేషన్ చేయించు కునుటకు కొన్ని టెక్నికల్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.అవి తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకునుటకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టరు బి.శివనారాయణ రెడ్డి,డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, డియల్డివో వై.దోసిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన చర్యలేంటి ?

మొదటిపేజి తరువాయి

ఉన్నత విద్యా సంస్థలకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.7,480.21 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో కలిపి మొత్తం రూ.8,557.21 కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేసినట్లు మంత్రి బదులిచ్చారు. అలాగే ఏలూరు జిల్లాలో 1803 పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలకు గాను 1275 విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదించగా రూ.462.36 కోట్లు కేటాయించడం జరిగిందని,దీనిలో రూ.310.46 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అవగాహన కల్పించడానికి ఎలాంటి చర్యలు చేపట్టారు. లోక్‌సభలో మరో ప్రశ్న సంధించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బదులిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి ఆంధ్రప్రదేశ్‌తో సహా ఏలూరు జిల్లాలో గత ఐదేళ్లలో స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు, ప్రత్యేకించి ప్రారంభకులకు అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు డీమ్యాట్ ఖాతాల ద్వారా వ్యాపారం చేయాలని, అక్టోబర్ 2024 నాటికి, డిపాజిటరీలలో దేశం మొత్తం 11.82 కోట్ల మంది ప్రత్యేక డీమ్యాట్ ఖాతాదారులు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఏపీలో 41,15,419, ఏలూరు జిల్లాలో 88,784 మంది డీ మ్యాట్ ఖాతాదారులు ఉన్నారని,ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఏపీలో 482 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా 20,097 మంది పాల్గొన్నారు మంత్రి సమాధానం ఇచ్చారు.

# వేగువాడ పోస్ట్ ఆఫీస్‌లో అవినీతి

మొదటిపేజి తరువాయి

బాదితులు భీష్మించారు. వివరాల్లోకి వెళ్తే.. పెదవేగి మండలం వేగివాడలోని పోస్టల్ బ్రాంచి కార్యాలయంలో ఐదేళ్ళ కిందట నాగరాజు అనే వ్యక్తి బ్రాంచి పోస్టుమాస్టర్గా ఉండేవారు.

ఆ సమయంలో గ్రామంలో పొదుపుద్వారా కలిగే లాభాలు, ఇప్పుడు పొదుపు చేస్తే భవిష్యత్లో ఏలా ఉపయోగపడుతుందో వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంతో చాలామంది పొదుపు ఖాతాలు తెరిచి, నెలనెలా పొదుపు చేస్తూ వచ్చారు. భవిష్యత్ అవసరాలకు ఉపయోగ పడుతుందనే ఆలోచనతో ఎవ్వరికివారు తమ కష్టార్జితం సొమ్మును పొదుపు కోసం వినియోగించారు. పొదుపు ఖాతాదారులంతా దాదాపు పేదలే కావడం గమనార్హం.

రోజువారీ కూలీలు, సామాజిక పింఛన్లు తీసుకునేవారే ఎక్కువగా పొదుపు చేశారు. అప్పటి బ్రాంచ్ మేనేజర్ నాగరాజు లబ్దిదారుల ఖాతా పుస్తకాలనుకూడా తనదగ్గరే పెట్టుకుని, నెలనెలా లబ్దిదారులు కట్టే పొదుపు సొమ్మును జమచేస్తున్నట్లుగా చూపిస్తూ ఒక రసీదు ఇచ్చేవారని బాధితులు సత్యవరపు సుబ్బారావు, లింగంపల్లి.రాంబాబు, చిట్టూరి బాబూరావు, కాలి యోహాను, సింగవరపు రత్నకుమారి, చొక్కా నర్సమ్మ తదితరులు తెలిపారు. అయితే ఆ సొమ్మును పోస్టాఫీసు ఖాతాలో జమ చేయకుండా చెల్లని రసీదులు ఇచ్చారని ఇప్పుడు తెలిసిందని బాధికులు వాపోయారు. ఇలా దాదాపు అరకోటి పైనే స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాదితులు ఆందోళనతో స్పందించిన పోస్టల్ శాఖాధికారులు పోస్టల్ శాఖ ఏలూరు ఇనస్పెక్టర్ శ్రీకాంత్‌ను విచారణాధికారిని నియమించారు.

బాదితులు అందోళనతో బ్రాంచి పోస్టాఫీసును తెరవనీయకపోవడంతో పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణతో పాటు సంఘటనా స్థలానికి చేరుకున్న పోస్టల్ శాఖ ఇనస్పెక్టర్ శ్రీకాంత్.. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి. సంబంధిత పోస్టు మాస్టర్ పై చర్యలు తీసుకుంటామని, బాదితుల సొమ్మును తిరిగి ఇప్పిస్తామని చెప్పడంతో బాధితులు ఆందోళన విరమించారు. దీనిపై ప్రస్తుత బ్రాంచి పోస్టు మాస్టర్ ను వివరణ కోరగా ఖాతాదారులు ఆరోపణలపై విచారణకు ఇనస్పెక్టర్ను ఉన్నతాధికారులు నియమించారని, పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలుస్తాయని చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారం నాణ్యతతో వుండాలి

మొదటిపేజి తరువాయి

డ్రయిన్ వాటర్, వర్షపు నీరు సరైన పారుదల లేక తమ కాలనీలో దోమలు చేరుతున్నాయని ఈ సమస్య పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండవల్లి మండలం కానుకల్లు గ్రామానికి చెందిన పీ.మీనా కుమారి అర్జీనిస్తూ గ్రామంలో మంచినీటి భావి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నిడమర్రు మండలం చానమిల్లికి చెందిన సంకు నాగ రామాంజనేయులు తమ వ్యవసాయ భూమి పక్కన చేపల చెరువు తవ్వడం వల్ల తమచేనుకు తీవ్ర నష్టం కలుగుతుందని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళ్ళ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ

మొదటిపేజి తరువాయి

పదో తరగతి తర్వాత ఐటిఐ చదువుతో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగించు కోవాలన్నారు. ఒక విద్యార్థి చదువుతున్న పాఠంలోని సారాంశాన్ని అడిగి తెలుసుకుని,దీని ద్వారా నీకు ఏమి అర్థమైంది. రేపటి పాఠాలు ముందుగానే చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చు అని వివరించారు. విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనాన్ని చేసి ఆహార పదార్థాలను రుచి చూశారు. రోజు ఆహారం రుచిగానే ఉంటుందా అని ప్రశ్నించగా చాలా బాగుంటుందని విద్యార్థులు బదులిచ్చారు. ఆహార పదార్థాలు వడ్డించిన అనంతరం తినేముందు ప్రార్థన గీతాన్ని ఆలపించి భుజించడం గమనించిన జిల్లా కలెక్టర్ గీతాన్ని ఎలా చక్కగా పాడాలో స్వయంగా పాడి వినిపించారు. తనిఖీ సందర్భంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఏ.శ్రీకాంత్, తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఆర్ఐ కే.లక్ష్మీ కిరణ్, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వెబ్ సైట్

మొదటిపేజి తరువాయి

పరిష్కారమైన ప్రతి సమస్య ప్రజలకు తెలిసే విధంగా వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను వెబ్ సైట్ లో పొందుపరిచి సంబంధిత శాఖలకు పంపించడం జరుగుతుందని మంత్రి రామానాయుడు ఇందుకు సంబంధించి ప్రతి కార్యాలయాల్లో మోడల్ అధికారులకు బాధ్యతలు అప్పగించామని మంత్రి చెప్పారు. ఆయా సమస్యలు పరిష్కరించిన తర్వాత ఆయా సమాచారంను ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని దీనివలన ప్రజలకు వెసులుబాటు కలుగుతుందని రామానాయుడు తెలిపారు.

# ప్రతి మండల తాహిసిల్దార్ కార్యాలయంలో "పిజిఆర్ఎస్ - మీ కోసం" కార్యక్రమం

## –ఆర్డీవో రాణి సుస్మిత



కొవ్వూరు,మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం ప్రతిమండల తాహిసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీలను పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ డివిజన్ స్థాయి అధికా రులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కా ర్యాల యంలో నిర్వహించిన "పిజిఆర్ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లా డుతూ "పిజిఆర్ఎస్ – మీకోసం" ద్వారా ప్రజల నుంచి 3 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారునికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలపై విద్యార్థినీలకు అవగాహన



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని లకు ద్వారకాతిరుమల 2 సచివాలయంలో మహిళా కానిస్టేబుల్ లక్ష్మీ సృజన విద్యార్థినిలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి అవగాహన కల్పిం చారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనేది చాలా ఉపయోగకరమైనది మరియు ప్రమాదకరమైనది కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ప్రపంచంలో నలుమూలల జరుగుతున్న విషయాలను చాలా తక్కువ సమయంలో మనం ఇంటి దగ్గర నుండే తెలుసుకోగలుగుతున్నాము. మరియు విద్య, వైద్యం, రీసెర్చ్, సైన్స్ అండ్ టెక్నాలజీ గురించిన అత్యంత విలువైన సమాచారాన్ని పొందగలుగుతున్నాం.

మనం ఫేస్బుక్లో పెట్టే ఫొటోస్ వలన మార్ఫింగ్ వంటి ప్రమాదాలకి కూడా గురి కావచ్చు కనుక సాధ్యమైనంత వరకు మన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయకపోవడం మంచిదని చెప్పడం జరిగింది.

ప్రస్తుత తరాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జనరేషన్ అనవచ్చు అంతేకాకుండా మనం ప్రయాణించాల్సిన దూరాన్ని కూడా జిపిఎస్ లోకేషన్ ద్వారా తెలుసుకుని అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వల్ల కలిగే నష్టాలు కూడా వివరించడం జరిగింది. ఫేస్బుక్, ట్విట్టర్లో వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్లు అవతల ఉన్న వ్యక్తి వివరాలు సరిగ్గా తెలుసుకోక మన వ్యక్తిగత ఉద్యోగ సమాచారం మొత్తం అందజేయడం వల్ల కూడా మనకి పరువు నష్టం కలిగే ప్రమాదం ఉందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయిని లావణ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం ముగింపు - కన్నుల పండుగగా పోలి స్వర్గం వేడుక



కార్తీకమాసం ముగింపు సందర్భంగా భీమడోలు వ్యాప్తంగా పోలిస్వర్గం వేడుక వైభవంగా కన్నులపండుగగా జరిగింది. సోమవారం తెల్లవారుజాము మూడు గంటల నుంచి భీమడోలు మండలంలోఉన్న గుండుగొలను,పాతూరు,భీమడోలు, కురెళ్లగూడెం, పూళ్లలోని గోదావరి కాలువగట్టు తీరంలోని ఘాట్లు దీపకాంతులతో మెరిసిపోయాయి.

మహిళలు అరటి దొప్పలలో దీపాలు వెలిగించి భక్తితో నమస్కరించి కాలువలో వదిలి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రాహ్మణులకు దీప దానాలు చేసారు. పోలిస్వర్గం కథ విన్నారు. ఈసందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పండితులు సీతారామయ్య మాట్లాడుతూ భీమడోలు కాలువగట్టు శ్రీకనకదుర్గమ్మ ఆలయం వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు భారీగా విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు విడిచిపెట్టారని, కార్తిక స్నానం, దీపారాధన వ్రతదీక్షగా చేసిన మగువలు మార్గశిరశుద్ధ పాడ్యమినాడు ఉద్యాపన చేసుకుం టారన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న మహిళలపై కేసు నమోదు


**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** అక్రమంగా నాటుసార విక్రయిస్తున్న మహిళను అదుపులకు తీసుకొని 8 లీటర్ల నాటు సారాను సీజ్ చేశామని హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని దర్భ గూడెం గ్రామంలో నాటుసార విక్రయిస్తున్నారని సమాచారం మేరకు దాడుల నిర్వహించి మహిళను అదుపులోకి తీసుకొని ఎనిమిది లీటర్ల నాటు సారాను సీజ్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమంగా సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు భీమడోలు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు 220/132/33-కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించనున్న మరమ్మత్తు పనుల కారణంగా మండలంలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఎడి ఇ .గోపాలకృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా పాడైపోయిన కండక్టర్ల స్థానంలో నూతన కండక్టర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు.

ఈ మేరకు ఉదయం 8:30 గంటల నుంచి. సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచి పోతుందన్నారు. ఈ క్రమంలో 11కె.వి. గుండుగొలను, పారిశ్రామిక ఫీడర్,నాగ హనుమాన్ ఫ్యాక్టరీ ఫీడర్,సూరప్ప గూడెం వ్యవసాయ,మెయిన్ ఫీడర్లు, పొలసానిపల్లి వ్యవసాయ ఫీడర్,తో పాటు పాటు సూరప్ప గూడెం, పాతూరు, దిగుడుపాటి దిబ్బ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు ప్రత్యామాయ ఏర్పాటులు చేసుకోవాలని ట్రాన్స్కో ఎడిఇ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లింగ వివక్షతపై అవగాహన





**ఏలూరు,మేజర్న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు నిర్వహిస్తున్న నేషనల్ జెండర్ కాంపెయిన్ నయి - చేతన - 3.0లో భాగంగా లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్న స్త్రీలను తక్కువ చేసి చూడడం తగదని, లింగ వివక్షత అనాగరికమన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వి కాంతి ప్రియ మాట్లాడుతూ అనేక రకాలుగా స్త్రీలపై జరుగుతున్న ఈ హింసను నిరసిస్తూ అలాంటి సంఘటనలు జరిగినప్పుడు తెలియజేయాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ ను విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం కార్యక్రమాన్ని సమన్వయం చేసిన వృక్ష శాస్త్ర అధ్యాపకులు టీవీఎస్ పద్మావతి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు వి వెంకట్రావు,ఎస్ పరమేశ,టి వెంకట దుర్గాప్రసాద్, ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 48వ డివిజన్లో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినటు వంటి 48వ డివిజన్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం బడేటి చంటి అమృత హస్తాలు మీదుగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ నున్న స్వాతి కిషోర్,డివిజన్ టిడిపి ఇన్చార్జ్ తిరుపతి రావు,కార్పొరేటర్ వందనాల శ్రీనివాస్ భవాని, మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, డివిజన్ గ్రామ పెద్దలు,బడేటి అభిమానులు, మహిళలు స్వామివారి భక్తులు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### నేడు ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఈ నెల 3వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రాంకుమార్ తెలిపారు. జిల్లాకు సంబంధించిన విభిన్న ప్రతిభావంతులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ 'వల్లభు' ఇక లేరు





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు మున్సిపల్ మాజీ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి (71) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు, తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘం పనిచేసి మంచి నాయకునిగా పేరు సంపాదించారు, విఎన్ఎం ట్రాన్స్పోర్ట్ అధినేత వల్లభు నారాయణమూర్తి మృతి పట్టణానికి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు అన్నారు, నారాయణమూర్తి భౌతిక కాయానికి పూలమాలవేసి అంజలి ఘటించారు, అలాగే పలువురు పట్టణ ప్రముఖులు నివాళులర్పించారు.

### రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కామినేని



**కలిదిండి,మేజర్ న్యూస్,** కలిదిండి మండలం ఎస్ఆర్ పి అగ్రహారం గ్రామములో జనసేన నాయకులు నల్లగోపుల చల పతి, మరియు హెూప్ చారిటబుల్ ట్రస్టు అద్వర్యంలో శాసనస భ్యులు డా.కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు అగ్రహారంలో ఒక పండగ వాతావరణంలా ఇలాంటి అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవటం చాలా సంతోషకరంగా ఉంది. హెూప్ చారిటబుల్ ట్రస్టును ప్రారంభం చేశారు. ఇప్పుడు ఆ ట్రస్టు వల్ల సుమారు 18 వేలకు పైగా సహాయం అందించటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంద్రాజు శ్రీనివాసరావు, కొల్లి బాబి, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు పద్మజ, మధుసూదన్‌కు సేవా తపస్వి అవార్డులు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా జాతీయ నాయకులు చేపూరి పద్మజ,రాచగిరి మధుసూదన్ రావు6 సేవా తపస్వి అవార్డులకు ఎంపిక అయ్యారని సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. అభినయ నృత్య భారతి 29వ వార్షికోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్ సమక్షంలో ఏలూరులో ఈనెల 14 సాయంత్రం నాట్యాచార హేమ సుందర్ పర్యవేక్షణలో సేవా తపస్వి అవార్డులు బహుకరిస్తున్నారన్నారు. మధుసూదన్ రావు, పద్మజ ఎస్టీ వర్గానికి చెందిన నిరుపేద ప్రజలకు నల్లమల అటవీ ప్రాంతాలతో పాటు గుంటూరు,ప్రకాశం,నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లో గత 30 సంవత్సరాలుగా విద్య, వైద్య, పలు రంగాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. పద్మజ ప్రభుత్వ ఆరోగ్య శాఖలో రాష్ట్ర స్థాయి అధికారిగా, మధుసూదన్ రావు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా కర్నూలు, గుంటూరు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అభినయ నృత్య భారతి, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సేవా తపస్వి అవార్డుల కమిటీ ఎస్టీ ఎంప్లాయిస్ సంఘములో సేవలందిస్తున్న కొందరు నాయకులను గుర్తించి వారికి





అవార్డులను గత మూడు సంవత్సరాలుగా సంవత్సరానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేయడంపై సంఘ నాయకులు జాతీయస్థాయిలో హర్షం వ్యక్తం చేస్తున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు.

# పోలీసు శాఖలో కారుణ్య నియామకం



ఏలూరు,మేజర్ న్యూస్: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేసిన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ సంక్షేమంలో భాగముగా దివంగత ఎస్సై రామచంద్ర రావు కుమార్తె కు పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించి ఉద్యోగ నియమకపత్రాన్ని అంద చేశారు జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పనిచేస్తూ అనారోగ్యంతో చనిపోయిన ఎస్ఐ కస్సే రామచంద్రరావు కుటుంబానికి ప్రభుత్వపరంగా రావలసిన రాయితీలను త్వరగా అందించి దివంగత రామచంద్రరావు కుమార్తె ఉషారాణికి పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేస్తూ సోమవారం ఆర్డర్ కాపిని అందించారు. దివంగత ఎస్ఐ రామచంద్ర రావు పోలీసు డిపార్టమెంట్ కు ఎనలేని సేవలను అందించారని ఆయన స్ఫూర్తితో పోలీసు డిపార్టెంట్‌కు కష్టపడి ఉద్యోగ నిర్వహణ చేసి తండ్రి పేరు నిలబెట్టుకుంటూ జిల్లా పేరును నిలబెట్టాలని ఎస్‌పి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులంలో వైద్య శిబిరం



పెదపాడు,మేజర్ న్యూస్: చైల్డ్ రైట్స్ కమీషన్ మెంబర్ రాజేంద్ర ప్రసాద్,ఆశాజ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ డా.మాధవి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, వట్లూరులో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఆశ్రమ హాస్పిటల్ ఏలూరు నుండి ప్రముఖ గైనకాలజిస్ట్, ఆర్థోపెడిస్ట్, పీడియాట్రిస్ట్, జనరల్ ఫిజీషియన్లు ఈ శిబిరంలో పాల్గొని, విద్యార్థులకు తమ సేవలను అందించడం జరిగింది.

ఈ శిబిరం తమ పాఠశాలలో నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి హర్షం వ్యక్తం చేశారు.

# నేడు, రేపు నూజివీడు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



## – పాల్గొననున్న మంత్రి పార్థసారథి

నూజివీడు,మేజర్ న్యూస్: నూజివీడు నియోజకవర్గంలో ఈ నెల 3,4 తేదీల్లో ఆయా మండలాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆయా మండల ఆఫీసు నందు ఉదయం:9 గంటల నుండి సాయంత్రం 7 గంటల నిర్వహించబడుతున్నాయి. నూజివీడు నియోజక వర్గంలో ప్రజలు అనేక దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని గమనించిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్ని సమస్యలకు ఒక్కటే పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ నెల 3వ తేదీ,4వ తేదీలలో ముసునూరు, చాట్రాయి, ఆగిరపల్లి, నూజివీడు మండల తహసిల్దార్ ఆఫీసు నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు నిర్వహించబడునని దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా మంత్రి కొలుసు పార్థసారధి విజ్ఞప్తి చేశారు.నియోజక వర్గములో పలు గ్రామాల్లో ప్రజలు ల్యాండ్, సివిల్, క్రైమ్, ఉద్యోగ, వివిధ ప్రభుత్వ పథకాల సమస్యలు, రేషన్ కార్డు, పలు వ్యక్తిగత సమస్యలు మంత్రి దృష్టికి రాగా వీటన్నింటికి తక్షణ పరిష్కారం కోసం ఒక్కటే పరిష్కార వేదికను ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచనతో మంత్రి ఈప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేదికలో మంత్రితో పాటు, తహశీల్దార్, మండల అధికారులు, రెవెన్యూ, విద్యుత్, ఆర్,అండ్ బి, హెల్త్, తదితర ప్రభుత్వ అధికారులందరూ హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

# విద్యార్థులకు బోధివృక్ష ఎంతో మేలు



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన బిడ్డలకు నాణ్యమైన మెరుగైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో మొట్ట మొదటి సారిగా ఐటీడీఏ ఇన్ ఛార్జ్ పీవో, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి 'బోధి వృక్ష' అనే పేరిట ఒక వ్యాను ఏర్పాటు చేసి చదువు విలువను వివరిస్తున్నారు. ములగలంపల్లిలో అంగన్వాడి సెంటర్ వద్ద బోధి వృక్ష బస్సు ద్వారా చిన్నారులకు అవగాహన కల్పించారు బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండి చదువుకోవాలనే ఉద్దేశ్యంతో వారి కోసం ప్రత్యేకంగా ఈ బోధి బస్సు ను ఏర్పాటు చేశారు. ఈ బస్సు రోజుకొక గ్రామంలో స్థానిక అంగన్వాడీ , స్కూల్ వద్ద ఏర్పాటు చేసి పుస్తకాలలో ఉన్న విషయాలను వారికి అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. బోధి వృక్ష బస్సు పనితీరుపై జాయింట్ కలెక్టర్ ఎప్పటికప్పుడు వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా పలు అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పేరుతో పుస్తకాల బస్సు ఏర్పాటు చేయడం ఆనందకరంగా ఉందని తెలిపారు. అంగన్వాడి స్కూళ్లలో లేని పుస్తకాలను స్కూల్ బస్సులో ఏర్పాటు చేసి పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించే పద్ధతి తొలిసారిగా ఏజెన్సీలో ప్రవేశపెట్టారని దీని ద్వారా స్కూలుకి రాని పిల్లలు కూడా స్కూలుకి రావడానికి మక్కువ చూపుతున్నారని తెలిపారు. అంగన్వాడి టీచర్స్ బోధి వృక్ష బస్సు ద్వారా చిన్నారులకు ఎంతో అవగాహన కలుగుతుందని అన్నారు.

# ఆటో డ్రైవర్లు బాధ్యతతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలి





ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై కాంతి ప్రియ,వారి సిబ్బందితో కలిసి అభయ మహిళా రక్షక దళం గస్తీ నీ పట్టణంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి మహిళలు ఏలూరు పట్నానికి వచ్చే సందర్భంలో ఆటోలలో ప్రయాణం చేస్తూ ఉంటారని ఒంటరి మహిళలకు భద్రతను కల్పించాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లు కలిగి ఉండాలని ఎవరైనా ఆకతాయిలు ఆటోలలో మహిళలు బాలికలు ప్రయాణించే సమయాలలో వేధింపులకు గురి చేస్తే వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి తెలియచేయాలని,ఆటో డ్రైవర్లు ఎవరైనా ఆకతాయి వేదింపులకు మహిళలను గురి చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్ఆర్ పేట ఏలూరు వన్ టౌన్ కస్తూరిబాయ్ స్కూల్ తదితర ప్రాంతాలలో సాహితి కమైనటు వంటి కారణాలు లేకుండా రోడ్లపై తిరుగుతున్న విద్యార్థులను గమనించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

## 2025లో ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు దినాలు

ఏలూరు,మేజర్ న్యూస్: ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 1988 కింద జోన్ –2లోని షాపులు, ఎస్టాబ్లిష్మెంట్‌లో పనిచేసే ఉద్యోగులకు వేతనంతో కూడిన జాతీయ, పండుగ సెలవు దినాలు ప్రకటిస్తూ కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఏ.రాణి ఉత్తర్వులు జారీ చేశారు.

జాతీయ పండుగ సెలవులు రిపబ్లిక్ డే 26.1.25 ఆదివారం, మేడే 1.5.2025 గురువారం, స్వాతంత్ర దినోత్సవం 15.8.2025 శుక్రవారం, గాంధీ జయంతి 2.10. 2025 గురువారం మరియు పండుగ సెలవులు కనుమ 15.1.2025 బుధవారం,మహాశివరాత్రి 26.2.2025 బుధ వారం,రంజాన్ 31.3.2025(చంద్ర దర్శనం బట్టి) సోమవారం, ఏపీ ఆవిర్భావ దినోత్సవం 1.11.2025 శనివారం,క్రిస్టమస్ 25.12.2025 గురువారం వేతనంతో కూడిన సెలవులుగా ప్రకటించారు.

# నెలాఖరికి పల్లె పండుగ పనులు పూర్తి చేయాలి

**– అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు పర్యవేక్షించాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చేపట్టిన సిసి రోడ్ల పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లాలోని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, డ్వామా అధికారులతో మండలాల వారిగా పల్లె పండుగ కుండా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ అధికారులకు నిర్దేశించిన వారం వారం పనులు లక్ష్యాలపై సమీక్షించారు. పనుల ప్రగతిలో వెనుకబడిన మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేపడుతున్న పనుల సమాచారాన్ని రోజువారి నివేదిక ద్వారా సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చాట్రాయి, చింతలపూడి, నూజివీడు, జంగారెడ్డిగూడెం, కామవరపు కోట, తదితర మండలాలు పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయని, సంబంధిత అధికారులు ఈ మండలాల్లో పనులు వేగవంతం చేసి డిసెంబర్ చివరికి నూరు శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన 171 పనులకు సంబంధించిన బిల్లులు అప్ డేట్ చేయించి ఆన్ లైన్లో పొందుపరచాలని సంబంధిత మండల ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు.

డిసెంబర్ 15కి ఎక్కువ పనులు పూర్తిచేసే విధంగా సంబంధిత ఎంపీడీవోలు, జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించి వేగవంత చేయాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా నిర్మిస్తున్న మినీ గోకులం షెడ్లకు సంబంధించిన పనులపై కలెక్టర్ సమీక్షించారు. కొన్ని మండలాల్లో సరైన ప్రగతి లేదని దీనిని అధిగమించడానికి పశు వైద్య శాఖ అధికారులు రైతులను సంప్రదించి వారికి అవగాహన కల్పించి త్వరితగతినే గోకులాలను పూర్తి చేసుకొనేల చైతన్య పరచాలన్నారు.

సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.నెహ్రూ బాబు, డ్వామా పిడి. సుబ్బారావు ,వీడియో కాన్ఫరెన్స్‌లో పశు సంవర్ధక శాఖ ఏడిలు పాల్గొన్నారు.

# పోలీసుల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 37 ఫిర్యాదులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ (రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి ఇచ్చిన ఫిర్యాదులలో ఎక్కువగా భూ తగాదాలు ,వివాహ సంబంధమైన విషయాల పై ఫిర్యాదులు వచ్చాయి. పబ్లిక్ గ్రీవెన్స్‌కు వచ్చిన వృద్ధులు వికలాంగులను గమనించిన జిల్లా ఎస్పీ వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. పబ్లిక్ గ్రీవెన్స్‌లోకి వచ్చినటువంటి చిన్నపిల్లలకు జిల్లా ఎస్పీ స్వయముగా స్వీట్లు బిస్కెట్లను అందించి వారి ఏ స్కూల్లో చదువుతున్నది ఏ తరగతి చదువుతున్నది అనే విషయాలపై విచారించి నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఢిల్లీ ముంబై కలకత్తా చెన్నై లో నుండి సిబిఐ ఈడి అధికారులు అని చెప్పి ఫోన్లు చేసి మీరు సైబర్ నేరాలకు పాల్పడ్డారని చెప్పి బెదిరించి మీపై కేసును పలానా పోలీస్ స్టేషన్లో నమోదు చేశాము అని చెప్పి సదరు కేసులో మీ పేరును తొలగించాలి అని అంటే మీరు డబ్బులు చెల్లించాలని చెప్పి వచ్చే అనుమానాస్పద కాల్స్, సందేశాలపై cybercrime.gov.in లో తక్షణమే ఫిర్యాదు చేయండి. ఈ కార్యక్రమానికి వచ్చిన సుమారు 37 ఫిర్యాదులు అన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదిదారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు.

# విద్యార్థుల్ని కొట్టి కులం పేరుతో దూషించిన మ్యాథ్స్ టీచర్‌ని సస్పెండ్ చేయాలి







**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యార్థులకు న్యాయం చేయాలని సోమవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ గత నెల 25వ తేదీన ద్వారకాతిరుమలలో గల ఎంపీ.యు.పీ పాఠశాలలో మాథ్స్ టీచర్‌గా పని చేస్తున్న ఎం.న్.వి ముత్యాలరావు 3,4తరగతి విద్యార్థులైన గుండె త్రివిక్రమ్, గుండె సహస్ర లను బ్యాగులోంచి పుస్తకాలు లేటుగా తీశారని కారణంతో వాతలు తెలియ విధంగా కొట్టాడని ఇదే విషయం తల్లిదండ్రులు ఉపాధ్యాయుని అడగటానికి తల్లి తండ్రులు సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాలకు వెళితే అప్పటికే విషయం తెలుసుకొని అక్కడినుంచి టీచర్ వెళ్లిపోయాడని నాని తెలిపారు. అయితే 26.27 తేదీలలో విద్యార్థులను పాఠశాలకు పంపించగా ఆ లెక్కల మాస్టారు పాఠశాలకు రాలేదని. 28వ తేదీ విద్యార్థులు పాఠశాలకు రాగా లెక్కల మాస్టారు విద్యార్థి దగ్గరికి వచ్చి నన్ను అల్లరి పాలు చేస్తారా, పేపర్లో నన్ను ఎక్కిస్తారా తక్కువ కులం వాళ్లకి చదివి ఎందుకురా అని నోటికొచ్చినట్టే దుర్భాషలాడాలని ఇదే విషయం పాఠశాల హెచ్ఎంకి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ఆ ఫలితంగా మండల విద్యాశాఖ అధికారి ఈ విషయం పైన విచారణ జరిపారని కానీ ఆయనకి షోకాజ్ నోటీసు జారీ చేసి మూడు నాలుగు రోజులు కావస్తున్నా గాని ఎటువంటి చర్యలు ఆయన పైన తీసుకోకపోవడం వేనుక అనుమానాలకు తావిస్తుందని నాని తెలిపారు. ధర్నా అనంతరం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి మరి ఎస్పీకి తల్లిదండ్రులతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,పి.డి.ఎస్.యు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్ ఎస్ఎంఇ సర్వే వేగవంతం చేయాలి



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలోని వ్యాపార వినియోగ విద్యుత్ కనెక్షన్లు ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ వార్డు సచివాలయం సిబ్బందితో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎంఎస్ఎం ఈ సర్వేకు సంబంధించి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ పారిశ్రామిక వేత్తలు ఎం ఎస్ ఎం ఈ సర్వేకు పూర్తిగా సహకరించాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో 90 వేలకు పైగా సూక్ష్మ చిన్న తరహా ఎంటర్ప్రైజెస్ విద్యుత్ కనెక్షన్ల ఎం ఎస్ ఎం ఈ సర్వేను ఈ నెల నాలుగో తేదీ నుండి 2025 డిసెంబరు 1వ తేదీ నాటికి గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది ఏపీ ఎంఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ సమన్వయంతో పనిచేసి ఈ సర్వే ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు బ్యాంకు ఖాతాలకు 87 శాతం ఎన్‌పీసీఐ అనుసంధానం చేయడం జరిగిందని అన్నారు. అయితే అత్తిలి, ఆకివీడు, ఎలమంచిలి, పోడూరు, తాడేపల్లిగూడెం అర్బన్ పెనుమంట్ర, నరసాపురం మండలాల్లో ఎన్‌పీసీఐ సర్వే పురోగతిని పెంచాలన్నారు. ఎంపిసిఐ సర్వేలో ఎటువంటి పొరపాట్లుకి అవకాశము లేకుండా మరొకసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి బ్యాంకు ఖాతాకు తప్పనిసరిగా ఎన్‌పీసీఐ అనుసంధానం డేటా అప్డేట్ చేయాలని ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. హౌస్ హోల్డ్‌జియోట్యాగ్ ఆకివీడు, పోడూరు, గణపవరం, నరసాపురం,పెంటపాడు, మండలాలు భీమవరం, తాడేపల్లిగూడెం, అర్బన్ వెనుకబడి ఉన్నాయన్నారు. నూరు శాతం పూర్తి చేయాలని అన్నారు. హౌస్ డేటాలో మిస్ అయిన వారిని సచివాలయాలు వారీగా గుర్తించి చేర్పించే విధంగా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో 1 లక్ష 36 వేల 586 మంది హౌస్ డేటాలో మిస్సింగ్ లు ఉన్నట్లు వివిధ శాఖల రికార్డుల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. వీటి అన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధించిన శాఖల అధికారులు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి శ్రీపతి ఉన్నారు.

# కన్నుల పండుగగా కార్తీకమాసం చివరి రోజు వేడుకలు

**మల్లేపల్లి,మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో మల్లేపల్లి ఉప్పలపాడు గ్రామాల్లో ఉన్న శివాలయాలు అభిషేకాలతో భక్తులతో కిటకిటలాడాయి. అందులో భాగంగా మండలంలో మల్లేపల్లి గ్రామంలో కొత్తూరు రామాలయం వద్ద రామకుర్తి సత్తిబాబు గురువు ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే తల స్నానాలు ఆచరించి స్వామివారిని పల్లకిలో బాణాసంచాల మధ్య శివ నామాలు.భజన్త్రీలతో భక్తి గీతాలు ఆలపిస్తూ స్వామివారిని ఊరేగింపుగా గ్రామమంతట తీసుకువెళ్లారు. ఈ ఊరేగింపులో అధిక సంఖ్యలో మహిళలు అఖండ జ్యోతులను శిరస్సు మీద పెట్టుకుని గ్రామమంతా తిరిగి, భక్తులు స్వామివారి పల్లకి ముందు శివనామ స్మరణలతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ దృశ్యాలు చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఊరేగింపులో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. గత 20 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

# పేదలకు ఇచ్చిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్

**– అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం?**

**– అధికార పార్టీ ప్రజా ప్రతినిధితో ప్రారంభోత్సవం**



**కైకలూరు,మేజర్ న్యూస్,** అక్రమ కట్టడం దారులకు కొమ్ముకాస్తున్న పాలకులు గత పాలకుల మాదిరిగానే నేటి పాలకులు కూడా రాచపట్నం గ్రామంలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టకపోతే గత పాలకుల గతే నేటి పాలకులకు పడుతుందని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్ట రాజ్యాంగ అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ .ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేస్తున్న వైనం. అక్రమ కట్టడాలకుమూ పర్యవేక్షణ లేకపోవడంతో వీటి సంఖ్య మితిమీరిపోతుంది. కైకలూరు మండలం రాచపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని వరాహపట్నం కూడలి నుండి కలిదిండి వెళ్లే రహదారి ప్రక్కన పోరంబోకు స్థలాలను గత ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించిన సంగతి విధితమే అయితే ఆ ప్రాంతంలో ఒక బడా నేత అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిరుపేదలకు కేటాయించిన స్థలంలో అనుమతులు లేకుండా అక్రమంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణం చేపడుతున్న అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ,పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించటం దారుణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బడా నేత కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసి ఏకంగా ప్రజా ప్రతినిధితో ప్రారంభోత్సవం చేసి అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించాడు, సంబంధిత అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకొని నిరుపేదల భూమిని కాపాడాలని వారు కోరుతున్నారు.

# అత్యాచారం కేసులో నిందితుడికి 10 సం.ల కారాగార శిక్ష

**– రూ. 3వేలు జరిమానా**

**– మహిళా కోర్టు 5వ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి తీర్పు**

**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రెండవ పట్టణ పోలీసు స్టేషనులో 2022లో నమోదైన అత్యాచారం కేసులో నిందితుడైన ఆకివీడు మండలం గుమ్ములూరు గ్రామానికి చెందిన గండికోట తరుణ్ తండ్రి జయరాజు అనే అతనికి ఏలూరు మహిళా కోర్టు 5వ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి 10 సం.లు కారాగార శిక్ష, రూ. 5వేలు జరిమానా విధిస్తూ సోమవారం సాయంత్రం తీర్పు వెల్లడించారని ఆ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తెలిపారు. ఈకేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఆకివీడు మండలం గుమ్ములూరు ప్రాంతానికి చెందిన నిందితుడు గండికోట తరుణ్ తండ్రి జయరాజు అనే వ్యక్తి భీమవరం మండలం సీసలి గ్రామస్తురాలు భీమవరం డి.ఎన్.ఆర్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ చదువుతున్న విద్యార్థినిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా శారీరకంగా అనుభవించి అత్యాచారానికి పాల్పడి మోసం చేశాడని తెలిపారు. తరువాత ఆమెను పెండ్లి చేసుకోవడానికి నిరాకరించాడు. ఆమె తల్లిదండ్రులు ద్వారా పెద్దల్లో పెట్టి అడిగించినా ఒప్పుకోలేదు. దానిపై ఆ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో భీమవరం రెండవ పట్టణ పోలీసు స్టేషనులో 2022 అక్టోబర్ 5న అప్పటి సి.ఐ బి. కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడైన తరుణ్‌ని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, సాక్షులను విచారించి పూర్తి దర్యాప్తు రిపోర్టును కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టడానికి భీమవరం రెండవ పట్టణ పోలీసులు సహకరించారు. కోర్టులో బాధితురాలు ఆమె తరుపున సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు ప్రవేశ పెట్టి వాదనలను త్వరతగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టారు. నిందితుడైన తరుణ్ తల్లిదండ్రులపై ఆరోపణలు నిరూపణ కాకపోవడంతో వారిపై కేసు కొట్టివేసినట్లు ఆకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు.

# 7న పండుగ వాతావరణంలో మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమం

**– ధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 7వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ టీచర్)పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ బంగ్లా నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల (పేరెంట్ – టీచర్)సమావేశ నిర్వహణ ఏర్పాట్లపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ,సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరెంట్ ‌– టీచర్ సమావేశం ద్వారా విద్య నేర్చుకునే పిల్లలు వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడమనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ నెల 7న జరగబోయే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో భాగస్వామి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చని అన్నారు.

పిల్లల సమస్యలు ,అభ్యాసం, సామర్థ్యాలు క్రీడలు,కళలు పట్ల ఆసక్తిని ఉపాధ్యాయుల ముందు నుంచి వారిని మరింతగా ఆయా అంశాల్లో పరిణితి సాధించేలా ప్రోత్సహించవచ్చు అన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆర్.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## చాంబర్ కళాశాలలో కాపులకు సముచిత స్థానం కల్పించాలి




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** చాంబర్ ఆఫ్ కామర్స్ కళాశాల నందు కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి సముచిత స్థానం కల్పించాలని పలువురు కోరుతున్నారు, చాంబర్ ఆఫ్ కామర్స్ అనుబంధ సంస్థగా ఉన్న ఈ ఎడ్యుకేషనల్ సొసైటీ నందు వ్యాపారవేత్తలు అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులు ఉన్నారని,ఒకటి రెండు సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. కార్యదర్శిగా సేవలు అందించిన ఆడిటర్ రామరాజు దివంగతులు కావడంతో ఆ పదవిని కాపు సామాజిక వర్గానికి చెందిన వారితో భర్తీ చేయాలని కొందరు కోరుతున్నారు, ఛాంబర్స్ కళాశాల అభివృద్ధికి భవన నిర్మాణాలకు ఆర్యవైశ్య సామాజిక వర్గం,క్షత్రియ సామాజిక వర్గం అనేక నిధులు ఇచ్చి సహకరించారని,అందరికీ సమన్యాయం చేయాలని మంచి సంకల్పంతో ఈసారి కార్యదర్శి పదవిని కాపు సామాజిక వర్గానికి కల్పించాలని కోరుతున్నారు.

## నేడు విజయవాడలో జరిగే ప్రజా హక్కుల సభ విజయవంతం చేయండి



**చాట్రాయి,మేజర్ న్యూస్:** ఈనెల 3వ తేదీ మంగళవారం విజయవాడలో జరిగే ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని మర్రి బంధం గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. హరినాథ్,దుర్గం పుల్లారావు కోరారు. ప్రజా హక్కుల సభ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చి ఐదు నెలల గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, మతోన్మాద శక్తులతో పవన్ కళ్యాణ్ కూటమి పేరుతో చేతులు కలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ ఎమ్ లిబరేషన్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## నేడు చాట్రాయిలో ప్రజా దర్బార్

**చాట్రాయి,మేజర్‌న్యూస్:** చాట్రాయిమండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తామని,ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ఆర్జీల ద్వారా లిఖిత పూర్వకంగా అందచేయాలని మండల పరిషత్ అధికారిణి విజయలక్ష్మి పేర్కొన్నారు.

### సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఆర్డీవో దాసి రాజు



ప్రజా సమస్యల పరిష్కార వారధి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) దాసిరాజు అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో సుమారు 26 ఫిర్యాదులను ఆర్డీవో రాజు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నిర్ణీత సమయం వరకు వేచి చూడకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నర్సాపురం రెవెన్యూ డివిజన్ కి మంచి పేరు తీసుకుని రావాలన్నారు.